
**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 66 | శుక్రవారం, 21 నవంబర్ 2025



పార్ట్-3

## సంచలనం రేపుతున్న
# ఇసుక దందా

- 'పాలకుర్తి వాణి' కథనాలతో తీవ్ర చర్చ
- నరసింహుడికి అసలు ఎవరు సహకరిస్తున్నారు?
- గతంలో సైలెంట్.. ఇప్పుడు వైలెంట్ గా ఇసుక దందా

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** నియోజకవర్గ కేంద్రంలో అక్రమ ఇసుక దందా వ్యాపారం చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ఇప్పటికే పాలకుర్తి వాణి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురిస్తుండ దంతో ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇంతలా అక్రమ దందా కొనసాగుతుందా? అని నివ్వెర పోతున్నారు. అసలు అమాయగాడు నరసింహుడికి సహకరిస్తున్నదెవరు? అనే అంశం జిల్లా అంతటా తీవ్ర చర్చనీయాంశం అవుతుంది. అధికారులు సైతం ఈ వ్యవహారంపై సైలెంట్ గా ఆరాధిస్తున్నట్లు తెలుస్తోంది.

### ఒక్కసారిగా వెలుగులోకి..

పాలకుర్తికి ప్రతిరోజు ఇతరత్రా మార్గాల్లో పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. కొందరు రహస్య మార్గాల్లో వ్యాపారం చేస్తుండగా.. మరికొందరు దర్జాగా ప్రధాన రహదారులపైనే టాక్టర్లతో వెళుతూ అక్రమ దందాలు కొనసాగిస్తున్నారు. ఈ వ్యాపారంలో ఆరితేరిన ఓ వ్యక్తి ఇదంతా అధికారుల అండదండలతోనే కొనసాగిస్తున్నట్లు విడికిడి. అంతేకాక ఆయా నరసింహుడు అంతా నేనే చూసుకుంటా.. అందరం కలిసి ఇసుక వ్యాపారం చేసుకుందామని సహచరులను ప్రోత్సహిస్తూ దోచుకుంటున్నాడు. కమిషన్ రూపంలోనూ ఆయనే జేబులు కూడా నింపుకుంటున్నాడు. ఇక ట్రాక్టర్లు పోలీసులు, అధికారులకు పట్టుపడితే పెద్ద మనుషుల చొరవ తీసుకొని సెటిల్ చేస్తుంటాడు. ఇసుక రవాణాలో అధికారులకు బండ్లు చిక్కితే ఎలా విడిపించాలో ఆయనకు వెన్నుతో పెట్టిన విద్యగా మారింది. కూరలో పోపేసిన0త ఈజీగా పని పూర్తి చేస్తాడు. ఎవరికి ఎలా ముట్ట చెప్పాలో ఆయనే అంతా సైలెంట్ గా చూసుకుంటాడు.

### విలేకరులు, పోలీసులు.. మనతోనే..

ఇసుక అక్రమ వ్యాపారంలో ఘనాపాటి అయిన ఆయా నరసింహుడు.. విలేకరులు, పోలీసుల పేర్లు చెప్పుకొని మరి ఈ దందా చేస్తుండడం విస్మయానికి గురిచేస్తుంది. పాలకుర్తి కేంద్రంగా అనేకసార్లు ఇలాంటి ఉత్త మాటలతో అందరికీ అయోమయానికి గురిచేస్తాడు. ఎవరైనా చూస్తే అబ్బా ఈయనకు ఇంత ఉందా? అని ముక్కున వేలు వేసుకునేలా ప్రవర్తిస్తాడు. ఈ అక్రమ దందా విషయంలో ఆయన స్టైలే సపరేట్ గా ఉంటుంది. మరల బాహ్య ప్రపంచంలో ఏం తెలియనట్లుగా ఉంటాడు. ఇకనైనా అధికారులు, సిబ్బంది ఆయనపై ఓ కన్నేసి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఓ పోలీస్ అధికారి వివరణ కోరగ తమ దృష్టికి కూడా వచ్చినట్లు సమాధానం ఇచ్చారు. రాత్రి సమయంలో నిఘాను పటిష్టం చేస్తామని తెలిపారు. అటు పాలకుర్తి వాణి ఇసుక దందా వరుస కథరాల పై ఇంటెలిజెన్స్, నిఘా వర్గాలు కూడా ఆరాధిస్తున్నట్టు తెలుస్తుంది.




## ఎర్త్ సుమిత్ 2025లో
# డిప్యూటీ సీఎం

**వరంగల్, పాలకుర్తి వాణి బ్యూరో :** నాబార్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్‌లో ప్రారంభమైన మొదటి ఎర్త్ సుమిత్ 2025 హైదరాబాద్ ఎడిషన్ కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారత అభివృద్ధిలో నాబార్డ్ పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసిస్తూ ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాబార్డ్ చైర్మన్ షాజీ, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్‌లోలో నటుడు
# ఆది సందడి

**వరంగల్, పాలకుర్తి వాణి బ్యూరో:** ప్రముఖ సినీ నటుడు హీరో సాయికుమార్ తనయుడు ఆది సాయికుమార్ నేడు వరంగల్ నగరంలో సందడి చేశారు. గురువారం కార్తీక మాసం చివరి రోజు కావడంతో కుటుంబ సమేతంగా ఆయన వేయి స్తంభాల దేవాలయం, శ్రీ భద్రకాళి దేవాలయం సందర్శించారు. ఈ సందర్భంగా రుద్రేశ్వర స్వామిని , భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# పక్కాగా విజయోస్తు 2.0



**పాలకుర్తి వాణి, జనగామ:** కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్, జిల్లా విద్యశాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్లు, అన్ని రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల, సి ఆర్ పి లు ఎంఐఎస్ కోఆర్డినేటర్ల తో పలు అంశాల మీద రివ్యూ చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ఉపాధ్యాయులకు విద్యార్థులకు 100 శాతం హాజరు నమోదయ్యేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రివ్యూ మీటింగ్ లో ఏడి సత్యప్రసాద్, ఏఎంఓ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

### జిల్లా అధికారులుగా గర్వ పడుతున్నాం..

జనగామ జిల్లాకి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో వివిధ అంశాల్లో పలు అవార్డుల వస్తున్న నేపథ్యంలో గురువారం అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్ లో సంబరాలు చేసుకున్నారు. జల సంరక్షణ లో భాగంగా మన జిల్లా మన నీరు అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, జిల్లా, మండల, గ్రామ స్థాయి కార్యాలయల్లో ఇంకుడు గుంతలని నిర్మించడంతో జల శక్తి పురస్కారం వచ్చింది. ఈ నేపథ్యంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు గురువారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదరపు కలెక్టర్ పింకేస్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.

### ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ (పీఎం ఎఫ్ఎంఈ) పథకం కింద ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఆదర్శ జిల్లాగా మార్చేందుకు సహకరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నిత్యం మనకు కావలిసినవి, ఎక్కడో తయారు చేసిన వాటిని కొనడం కంటే స్థానికం గా తయారు చేసినవి మంచివన్నారు. అందులోను మహిళా సంఘాల సభ్యుల నుండి వచ్చే ఉత్పత్తుల మీద ప్రజలకు ఎక్కువ నమ్మకం ఉంటుందన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్, పాలకుర్తి వాణి :** బాలికల విద్యకు ఆటంకాలు లేకుండా ఉత్తమ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం కొడకండ్ల మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి 94 లక్షల వ్యయంతో నిర్మాణ, మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు, గతంలో నిలిచిపోయిన పెండింగ్ పనులు, విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త శౌచాలయాల నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సదుపాయాలు వినియోగంలోకి రావడంతో పాఠశాలలో చదువుతున్న బాలికలకు నాణ్యమైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానున్నదనీఎమ్మెల్యే అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి విద్యాసంస్థలో మౌలిక సదుపాయాల మెరుగుదలను ప్రాధాన్యతగా చూస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కొత్త భవనాలు అందుబాటులోకి రావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**వరంగల్, పాలకుర్తి వాణి బ్యూరో:** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల 25 వేల చెక్కులను వరంగల్ ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి నిజమైన వరమని చెప్పారు. ఎన్నో వేలాది పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయనిధి అండగా నిలుస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సీఎం సహాయము అందేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసినందుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

**వరంగల్, పాలకుర్తి వాణి బ్యూరో:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన మామిండ్ల కొమురయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన రూ.2 లక్షల ఎల్ఓసి కాపీనీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గురువారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.






# బాధిత కుటుంబానికి చేయూత

పాలకుర్తి వాణి, పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన చిట్యాల యాకన్న (డ్రైవర్) అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పరామర్శించి 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కాటబత్తిని సోమన్న(SR టీ పాయింట్) వారి సహకారంతో ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధి గుగ్గిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**పాలకుర్తి వాణి, భూపాలపల్లి :** భూపాలపల్లి విలేజ్ లో ఇస్లావత్ సీతారాం నాయక్ సంవత్సరీకానికి హాజరై బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన సేవలను వారు కొనియాడారు. విస్లావత్ రాజు నాయక్, దేవన్ నాయక్, డాక్టర్ వాసు నాయక్ , ప్రొఫెసర్ రాజు నాయక్, పోరిక అమ్రూ నాయక్, సుమలత, రమేష్ నాయక్, బాలు నాయక్, వాసు నాయక్, డాకు నాయక్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ కలెక్టర్ కు మంత్రి పొంగులేటి అభినందనలు

**వరంగల్, పాలకుర్తి వాణి బ్యూరో :** జల సంరక్షణ కేటగిరి 2 లో వరంగల్ జిల్లా అవార్డు సాధించింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఢిల్లీలో అవార్డు స్వీకరించిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్, మంత్రి తో చర్చించారు.



పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com
3
మన పల్లె.. మన ముచ్చట్లు | శుక్రవారం, 21 నవంబర్ 2025

# బకాయిల వసూళ్లపై వరుస కథనాలు

## స్పందించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డీఓ

## చెల్లించకుంటే ఆస్తుల జప్తుకు దేవాదాయశాఖ చర్యలు

**సోమేశ్వరాలయ టెండర్ బకాయిలపై పాలకుర్తి వాణి దినపత్రికలో వచ్చిన కథనాలకు విశేష స్పందన, ఆదరణ లభిస్తుంది. ఆయా కథనాలతోనే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించారు. దేవాదాయ శాఖ అధికారులు బకాయిదారులకు నోటీసులు అందజేసి వసూలు చేసేలా చర్యలు చేపట్టారు. ఏదేమైనా సంవత్సరాలుగా వసూలు కానీ పాత బకాయిల వసూలు చేస్తుండడంపై భక్తులు, ప్రజలు, పాలకుర్తి వాసులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** చారిత్రక శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో టెండర్ బకాయిలు పేరుకుపోవడంతో పాలకుర్తి వాణి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అక్టోబర్ 24న బకాయిల వసూలుపై నిర్లక్ష్య ధోరణి!, 25న టెండర్ వ్యవహారాలపై నిఘా వర్గాల ఆరా!, 26న దేవాలయంలో ఏక్ నిరంజన్! అనే శీర్షికలతో వరుసగా స్టోరీలు వచ్చాయి. ఈ వరుస కథనాలు సామాజిక మాధ్యమాలతో పాటు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఎమ్మెల్యే యశస్విరెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఆర్డీఓ వెంకన్నతో పాటు దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు సైతం కథనాల తాలూకు సమాచారం చేరింది. దీంతో శాఖ అధికారులు తక్షణమే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. పోలీసుల సహకారంతో ఇటీవల స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో సమక్షంలో బకాయిదారులను హాజరుపరిచారు. వెంటనే సంవత్సరాలుగా పేరుకుపోయిన టెండర్ పాత బకాయిలు చెల్లించాలని ఆదేశించారు. లేనిచో ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. ఆయాదిశగా దేవాదాయ శాఖ అధికారులు సైతం అడుగులు వేస్తున్నారు. కోర్టులు న్యాయవాదుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు వెళుతున్నారు. బకాయిలు వసూలు చేసేలా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాలపై సోమేశ్వరాలయ ఈవో



### దేవాలయంలో ఏక్ నిరంజన్!

- బకాయిదారులకు కొమ్ముకాస్తున్న ఓ అధికారి
- ఉన్నతాధికారుల ఆదేశాల సైతం బేఖాతరు!
- వరుస కథనాలతో హాట్ హాట్ చర్చ
- ఎవరా అధికారి అంటూ గుసగుసలు!

(పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి)

చారిత్రక శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంపై 'పాలకుర్తి వాణి దినపత్రిక'లో వరుసగా ప్రచురితమవుతున్న కథనాలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ ఆలయ అధికారి ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ.. ఈ వ్యవహారాలంతా తన కనుసన్నల్లో కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. పాత బకాయి దారులకు సైతం ఆయనే సలహాలు, సూచనలు ఇస్తూ కొమ్ముకాస్తున్నట్లు స్వయంగా ఆలయ సిబ్బందే చెబుతుండడం చర్చనీయాంశంగా మారుతుంది. ఫలితంగా పాత బకాయిలు చెల్లించడంలో ఆయా టెండర్దారులు నిర్లక్ష్య ధోరణి చూపుతున్నారు. దాదాపుగా 40 కోట్ల పాత బకాయిల వసూళ్లకు ఆయన పెద్దదిక్కుగా ఉండాల్సింది పోయి.. దేవస్థానం ఆదాయానికి గండి పడేలా వ్యవహరిస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొబ్బరికాయల టెండర్లు ఐదు ఆరుసార్లు వాయిదా పడిన.. చివరకు హైదరాబాదులో 25.50 లక్షలకు వేలంపాట పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులే టెండర్దారులకు మద్దతుగా నిలిచి టెండర్ కు వచ్చి వేలం పాట పాడేలా ప్రేరేపించారు. మరి ఈసారి కూడా సకాలంలో వేలంపాట జరుగుతుందో లేదో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ అధికారి చక్రం తిప్పుతూ గత టెండర్దారులకు కాలపరిమితిని మరికొన్ని రోజులపాటు పొడిగించే చర్యలకు కూడా పూనుకున్నట్లు తెలుస్తోంది. అలా జరిగితే దేవస్థానం ఆదాయంకు మరో విధంగా కూడా నష్టం జరిగే అవకాశం ఉంది. ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సకాలంలో టెండర్లు వేలం పాట జరిగేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఆలయంలో చక్రం తిప్పుతున్న అధికారిపై కూడా ప్రత్యేక నిఘా పెట్టాలని కోరుతున్నారు. ఈ విషయాలపై ఈవో మోహన్ బాబును వివరణ కోరగా.. ఆయా అధికారి ఎవరో తెలుసుకునే ప్రయత్నం చేస్తామని సమాధానం ఇచ్చారు. రానున్న రోజుల్లో టెండర్లు సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.







లక్ష్మీ ప్రసన్నను వివరణ కోరగా ఎట్టి పరిస్థితుల్లోనూ బకాయిలు చెల్లించాల్సిందేనని, లేనిచో ఆస్తులు జప్తు చేసేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు.



## రూ. 9.07 కోట్లతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

**హాజరైన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి వాణి, తొర్రూరు:** మండలంలోని కంటాయపాలెంలో పీఎంజీఎస్ వై పథకంలో మంజూరైన రూ. 9.07 కోట్లతో వంతెన నిర్మాణం పనులకు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన కీలక కార్యక్రమంలో భాగంగా ఈ వంతెన నిర్మాణం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కంటాయపాలెం గ్రామం సహా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న వర్షాకాల ఇబ్బందులకు ఇక శాశ్వతంగా పరిష్కారమవుతాయనీ అని తెలిపారు. ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో భారీ నిధులు తీసుకొచ్చాం. ప్రాంతాల అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి అని చెప్పారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. కంటాయపాలెం వంతెన ఈ మండలానికి కొత్త జీవం పోస్తుంది అని అన్నారు.

## ఘనంగా రామయ్య జన్మదిన వేడుకలు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ప్రముఖ విద్యావేత్త, పూర్వ శాసనమండలి సభ్యులు డాక్టర్ చుక్కా రామయ్య జన్మదిన వేడుకలు గురువారం హైదరాబాదులో నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రవీంద్ర, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధ్యక్షుడు గంటా రవీందర్, రామయ్య అభిమానులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, పాత్రికేయులు, రాజకీయ ప్రముఖులు ఆయనను స్వయంగా వచ్చి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ రామయ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**పాలకుర్తి వాణి, జనగామ:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ తో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో కాన్ఫరేన్స్ నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై దిశ నిర్దేశం చేశారు.

## వేలం పాట వాయిదా



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో 42 రోజులకు 1,82,000 ఆదాయం లభించినట్లు ఈవో కుమారి భాగం లక్ష్మి ప్రసన్న తెలిపారు. 202526 వచ్చే సంవత్సరం వేలం పాట కాలపరిమితిలో కార్తీక మాసం రానందున కొబ్బరి కాయలు, పూజా సామగ్రి (అభిషేకం, వాహన పూజ సామగ్రి మినహాయించి), టెండర్ షెడ్యూలు ఎవరు కొనుగోలు చేయలేదు. ఉన్నత అధికారులు ఆదేశాలతో 42 రోజులు పొడిగింపు తో ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మోకుదెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**పాలకుర్తి వాణి, వరంగల్ బ్యూరో :** గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు మోడెం యాదగిరి గౌడ్ కుమారుడు వరంగల్ జైలు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు గౌడ్ కూతురు సారీ ఫంక్షన్ వరంగల్ లోని లవ్లీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ ఫంక్షన్ కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారీని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బల్దియా 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మస్వామి గౌడ్, సట్ల స్వామి గౌడ్, మోడెం బిక్షపతి గౌడ్, సట్ల యాదగిరి గౌడ్,రాజన్న గౌడ్, రమేష్గౌడ్, స్వామి గౌడ్, రామగోని లక్ష్మణ్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341